జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

గురువారం 01-5-2025 పేజీలు : 4

పెద్దపల్లి కల్చరల్, ఏప్రిల్ 30: జిల్లాలో పదో తరగతి ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలుర కంటే బాలికలు 0.57 శాతం మంది ఎక్కువగా ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పదో తరగతి ఫలితాలను బుధవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు 96.89 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో పదో స్థానంలో నిలిచారు. గత ఏడాది కంటే 0.57 శాతం ఉత్తీర్ణత పెరగగా, రాష్ట్రస్థాయిలో రెండు స్థానాల్లో వెనుకబడింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జరిగిన పదో తరగతి వార్షిక పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 7,387 మంది విద్యార్థులు హాజరు కాగా, 7,157 మంది 96.89 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 3698 మంది బాలురకు గాను, 3,554 మంది 96.11 శాతం ఉత్తీర్ణులయ్యారు. 3,689 మంది బాలికలకు గాను, 3,603 మంది 97.67 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పెద్దపల్లి మండలం నిట్టూరు జడ్పీ స్కూల్‌కు చెందిన కె నిత్యామీనా 584 మార్కులు సాధించి జిల్లాలో టాపర్‌గా నిలిచారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి జడ్పీ స్కూల్‌కు చెందిన వైద్య శ్రీవరుణ్ 572 మార్కులు, జూలపల్లి మండల కేంద్రంలోని జూలపల్లి బాలుర పాఠశాల విద్యార్థి పి అశ్విత 568 మార్కులు సాధించారు.



# పది ఫలితాల్లో 96.89 ఉత్తీర్ణత

- రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచిన జిల్లా - మళ్లీ బాలికలదే పైచేయి - జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు




## పదో తరగతి 2025 ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

మిగతా 4లో...

## గతంలో కంటే రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించాలి

ప్రాపర్టీ సంబంధిత నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

4 లో..



## భూ భారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వీర్నపల్లి మండల కేంద్రాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్




2 లో..

# సింగరేణి ఆర్జీవన్ ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్య శిక్షణ



**గోదావరిఖని , ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**
సింగరేణి ఆర్జీవన్ అద్వర్యంలో గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి శిక్షణ ఇవ్వనున్నారు.వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ కోసం జివిటిసి లో దరఖాస్తు చేసుకున్న18 అభ్యర్థులను హైదరాబాద్ పంపించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసింది.బుధవారం స్థానిక యంయల్ఎ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై సింగరేణి ఆర్ జీవన్ జిఎం లలిత్ కుమార్ తో కలిసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా యం.యల్.ఎ మాట్లడుతూ టెక్ మహీంద్రా స్కిల్ బిల్డింగ్ ప్రోగ్రామ్ ఉచిత శిక్షణ అండ్ ఉద్యోగ నియామకాల కోసం హైదరాబాద్ కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో 3నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.18 నుండి 28 సంవత్సరాల వయస్సు,10వ తరగతి,ఇంటర్,గ్రాడ్యుయేషన్ చేసిన అభ్యర్థులకు హైదరాబాద్ కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో శిక్షణ కోసం పంపించనున్నట్లు వెల్లడించారు.మూడు నెలల శిక్షణ అనంతరం కిమ్స్ హాస్పటల్ లేదా ఇతర అనుబంద సంస్థలలో ఇన్నోవేషన్ హెల్త్ రీసెర్చ్ సర్టిఫికేషన్‌తో హెల్త్‌కేర్ సెక్టార్‌లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టంట్ బేసిక్ మెడికల్ టెర్మినోలజి,హ్యూమన్ అనాటమీ అండ్ ఫిజియాలజీ,పేషెంట్ కేర్ సర్వీసెస్,ల్యాబ్ ప్రదర్శనలు,ప్రథమ చికిత్స,ప్రాథమిక ఐ టి నైపుణ్యాలు,ఎంఎస్ ఆఫీస్ వర్డ్,ఎక్సెల్,పవర్ పాయింట్,ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్,కార్యాలయ సంసిద్ధత,సాఫ్ట్ స్కిల్స్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్,ఇంటర్నెట్ భావనలు,హాస్పిటల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్, ప్రాథమిక వైద్య పరిభాష అండ్ సంక్షిప్తాలు,ఔట్-పేషెంట్ బిల్లింగ్ ప్రక్రియ,ఇన్-పేషెంట్ బిల్లింగ్,క్రియ,నగదు అండ్ బీమా బిల్లింగ్ ప్రక్రియ,సాఫ్ట్‌వేర్ యాక్సెస్,ప్రాథమిక ఐ టీ నైపుణ్యాలు,ఎం ఎస్ ఆఫీస్,వర్డ్,ఎక్సెల్,పవర్ పాయింట్,ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ భావనలు,కార్యాలయ సంసిద్ధత,సాఫ్ట్ స్కిల్స్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ1 జియం డి.లలిత్ కుమార్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు,జివిటిసి మేనేజర్ దినిల్ కుమార్, నాయకులు బొంతల రాజేష్,పెద్దెల్లి తేజశ్వని ప్రకాష్ పాల్గొన్నారు.

# భూ భారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వీర్నపల్లి మండల కేంద్రాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్**



**వీర్నపల్లి, ఏప్రిల్ -30 ప్రజా జ్యోతి)**
భూ భారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. భూ భారతి, నూతన ఆర్ఓఆర్ చట్టంపై వీర్నపల్లిలో బుధవారం రైతు వేదికలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై చట్టంలోని వివిధ అంశాలను, ప్రయోజనాలను ప్రెజెంటేషన్ ద్వారా రైతులు, ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు-భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసు పుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు.

భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు.ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ భారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. వీర్నపల్లిలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, ఇంచార్జి తహశీల్దార్ ముక్తార్ పాషా, ఇంచార్జి ఎంపిడీవో అబ్దుల్ వాజీద్, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ , రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పదోన్నతి పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 30:**
పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ. ఎస్. ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సయ్యద్ మజారొద్దీన్, అబ్దుల్ మున్నిర్ అహ్మద్, ఏం.రాజన్న, ఆర్. బిక్ లాల్ లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. వీలైంత వరకు చట్ట పరిధిలో ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వివాహ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం ఏప్రిల్ ,30 (ప్రజాజ్యోతి)**





మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వీరగోని అజయ్ అర్చన కూతురు శ్రేయాన్సీ కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించరు మరియు మండలంలోని వివాహ శుభ కార్యాక్రమాలలో పాల్గొన్నారు. దర్యాపూరు గ్రామానికి చెందిన దొడ్ల స్వరూప కుమార్, కూతురు శ్రావణి విక్రమ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీసెల అధ్యక్షుడు వాజిద్ పాషా, తాజా మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, సింగల్ విండో డైరెక్టర్ కొంకటి మల్లయ్య, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్కతట్ల వినీత్, రాపల్లి రాజయ్య, లక్కం ప్రభాకర్, డాక్టర్ రామ్ రాజయ్య, ఆకోజ్ అశోక్, గట్టు సదయ్య, లక్కం రాజు, యూత్ నాయకులు సాదా స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సేవాస్ఫూర్తిని ప్రదర్శించిన బాలుడు..

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి).**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో అక్షయ తృతీయ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రయాణికులకు జనగామ నయాన్ అనే బాలుడు (8) జావా పంపిణీ చేశారు.. వేసవి తాపంలో ప్రజలు అల్లాడిపోతుండడంతో ప్రయాణికుల స్థితిని గమనించిన బాలుడు వారి తల్లిదండ్రులైన జనగామ ప్రవీణ్ జనగామ మమత సమక్షంలో జావాను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.. జావా పంపిణీ చేసిన బాలుడిని చూసి పలువురు అభినందిస్తూ నయన్ ను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని స్థానిక గ్రామ నాయకులు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన పోలీసులకు సన్మానం

**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 30,ప్రజాజ్యోతి:**



కమీషనరేట్ వ్యాప్తంగా పదవి విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి హాజరై మాట్లాడుతూపదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ అడిషనల్ డీసీపీగా పనిచేసిన ఏ. లక్ష్మీనారాయణ (41 సంవత్సరాల సేవ), సీసీఎస్ ఏసీపీగా విధులు నిర్వహించిన పి. కాశయ్య (28 సంవత్సరాల సేవ), కరీంనగర్ ఎస్బీలో పనిచేసిన ఎస్సై వి. వెంకట్ రెడ్డి (41 సంవత్సరాల సేవ),కరీంనగర్ ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వహించిన ఏ. ఆర్. ఎస్సై వి. బాలరాజు (40 సంవత్సరాల సేవ) వీరంతా కలిసి పోలీసు శాఖకు సుదీర్ఘకాలం పాటు విశేషమైన సేవలు అందించారన్నారు,ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఇతర ఏసీపీలు, ఇన్స్పెక్టర్లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట లో బంద్ ప్రశాంతం

**పాకిస్తాన్ చిత్రపటం దహనం**

**రోడ్డు పై వేసి తొక్కిన యువకులు..**



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ మండలం బంద్ విజయవంతంగా కొనసాగింది.జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం లో సామాన్య ప్రజలపై ఉగ్రవాదముకలు చేసిన హత్య ఖండనకు మరణించిన వారికీ శ్రద్దాంజలి ఘటిస్తూ వారికీ నివాళి అర్పించి మతోన్మాద ఉగ్రవాదానికి నిరసనగా బుధవారం ఎల్లారెడ్డిపేట మండలం వర్తక వాణిజ్యాలు మరియు హోటల్ యజమానులు స్వచ్ఛందంగా బందు నిర్వహించారు. ప్రపంచంలోని ఉగ్రవాదం అణిచివేతకు భారత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా భారత ప్రభుత్వానికి భారతీయులం అందరం మద్దతుగా ఉంటామని హిందూ ఉత్సవ సంధి నాయకులు పేర్కొన్నారు. కాశ్మీర్ లోని పహల్గాం కి విహారయాత్రకు వెళ్లిన వారిని మతం పేరుతో విభజించి, కొన్ని వర్గాల వారినే లక్ష్యంగా చేసుకుని హతమార్చిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యను ప్రపంచమంతా ఖండిస్తోందని వారన్నారు.. ఇప్పటికే చిప్ప చేత పట్టుకుని ప్రపంచమంతా తిరుగుతున్న పాకిస్తాన్ ఈ దుశ్చర్యకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఈ ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు, ప్రగాఢ శ్రదాంజలి గడిస్తుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమం హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సర్కారు దావకానాల్లో

## ప్రసూతికి అన్ని వసతులు

**డాక్టర్ అమరేందర్ రావు..**

**ముత్తారం ఏప్రిల్ ,30 (ప్రజా జ్యోతి)**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు భార్య దివ్య, పెద్దపల్లి ప్రభుత్వ దావకానాలో హాస్పిటల్లో మగ బిడ్డకి మొదటి కాన్పులో భాగంగా నెలలు నిండడంతో బుధవారం రోజు ఉదయము పెద్దపల్లి లోని ఎం సి హెచ్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అడ్మిట్ చేసుకొని ఆపరేషన్ చేయగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు. ముత్తారం ప్రభుత్వ వైద్యాధికారి గా విధులు నిర్వర్తిస్తూన్న నేను ప్రభుత్వ దవాఖానాలో తన భార్యకి డెలివరీ చేయించడంతో పలువురు ఉన్నతాధికారులు అభినందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం సి హెచ్ పెద్దపల్లి లోని హాస్పిటల్లో అన్ని వసతులతో కూడిన వైద్యం అందేలా చేస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు జిల్లా వైద్యాధికారికి డిసిహెచ్ కి కృతజ్ఞతలు తెలుపరు. మండలంలోని డెలివరీ కొరకు ఉన్న గర్భని స్త్రీలు జిల్లా ఆస్పత్రి మరియు గోదావరిఖని ప్రభుత్వ దావకాన గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రసవం జరిగేలా చూసుకోవాలని వారు తెలిపారు.

# గతంలో కంటే రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించాలి

**ప్రాపర్టీ సంబంధిత నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి)**

ఏప్రిల్ 30: గతంలో కంటే రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించాలని, ప్రాపర్టీ సంబంధిత నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.నెలవారి సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సిపి ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ ... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించి ప్రజల ప్రాణాలు కాపాడుటకు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని,రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్, టౌన్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి అని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్టుగా దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలను నియంత్రించాలని, ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు దొంగతనాలను కట్టడి చేసేందుకు చోరీ కేసుల్లో శిక్ష అనుభవించి జైలునుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలని సూచించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని, అదే విధంగా నమోదైన కేసులలో పారదర్శకంగా విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చూసి బాధితులకు పోలీస్ పై నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. నూతన చట్టాల ప్రకారం, సి సి టి ఎన్ ఎస్ 2.ఓ లో భాగంగా నేరాల విచారణ దర్యాప్తు మరియు నిరూపణ లో ప్రజలకు బాధితులకు పోలీసులపై నమ్మకం భరోసా కలిగించే విధంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగంలో భాగంగా గౌరవ కోర్ట్ నుండి ఇ- సమన్స్ సి సి టి ఎం ఎస్ అప్లికేషన్ ద్వారా ఆన్లైన్లో నేరుగా పోలీస్ స్టేషన్ కి పంపించడం జరుగుతుంది. అట్టి ఈ సమాన్స్ డౌన్లోడ్ చేసుకొని ఫిర్యాదుదారునికి, నిందితులకు సాక్షులకు సర్వ్ చేయడం జరుగుతుంది తర్వాత వారి కి సర్వ్ చేసిన అక్నాలెజిమెంట్ ను మరల ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి. ఇట్టి పూర్తి ప్రక్రియ ఈ కోర్టు అప్లికేషన్లో కోర్టు సంబంధిత అధికారులకు ఆన్లైన్లో కనిపించడం జరుగుతుంది. ఇట్టి ప్రక్రియను ఎప్పటికీ అప్పుడు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సిపి గారు సూచించారు. అదేవిదంగా ఇ -సైన్ ద్వారా ఫిర్యాదు దారుని దరఖాస్తు ఆధారంగా ఎఫ్ ఆర్ ఐ చేసిన వెంటనే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ సంబంధించిన డిజిటల్ సంతకం తో ఫిర్యాదుదారునికి ఎఫ్ఐఆర్ లింక్ వెళ్లడం జరుగుతుంది. %జు%- సాక్ష్య ద్వారా విచారణ, దర్యాప్తు సమయంలో లభించిన భౌతిక సాక్షాలు ను ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సాక్ష్యం లో అప్లోడ్ చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలు ఇబ్బంది జరగకుండా నిందితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ఏ సి పి, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఆత్మీయ సన్మానం

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి),ఏప్రిల్ 30:**

రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం రోజున ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి. కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం. నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**వీర్నపల్లి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**
వెలువడిన పరీక్ష ఫలితాలలో వీర్నపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు అని ప్రిన్సిపల్ అశోక్ తెలిపారు. ఇందులో 97శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. S.అక్షయ 541 మార్కులతో మొదటి స్థానం రిషిత 536 మార్కులతో రెండవ స్థానం నిషిత 529 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ అశోక్ తెలిపారు.
ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం ప్రతాప్ కుమార్‌లున్నారు.

# పదో తరగతి 2025 ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి)**
సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోర్సేనని మరోసారి నిరూపించడం జరిగిందని వారు తెలిపారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని వారు తెలిపారు.ఈ క్రమంలో బుధవారం విడుదల చేసిన యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించారని తెలుపుతూ బి. సాత్విక్ 589, ఎ. విష్ణుప్రియ, కె.శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్.సాత్విక్, ఎ. అన్విత్ 586,వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరన్కుమార్ వి. అక్షర 585, టి. అక్షర, జి.శ్రీమేదా, వి.శివచరణ్, పి. గణేశ్, యన్. మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్.నేహా, టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి.అఖిల్ రావు 583, జి.సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె.అలియా, యం.హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం.డి. ముఖీత్, అర్. మౌనిమా, కె.సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ.రంజిత్ రెడ్డి, కె. సుకృతి 580, తదితర విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘణవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.1140 విద్యార్థులకు గాను 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా, 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపినందుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్ఛాలతో పాటు స్కోరు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది. తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన ట్రాఫిక్ ఎసిపి



**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 30,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ వి.అశ్వినిని బుధవారం ట్రాఫిక్ ఎసిపి యాదగిరి స్వామి,ట్రాఫిక్ సీఐ కరీముల్లా ఖాన్ అభినందించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ తీగలగుట్టపల్లి చెందిన సాలగ్రామ శైలజ కరీంనగర్ బస్ స్టాండ్ లో బుధవారం సాయంత్రం పర్సును పోగొట్టుకున్నది, అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ వి.అశ్విని పోయిన పర్సును కనుగొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పర్సులో సుమారు రూ.3 లక్షలు విలువ గల బంగారు గొలుసు,రూ.1883 ఉన్నాయని సిఐ తెలిపారు,పర్సును అందులోని వస్తువులతో సహా బాధితురాలకు అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం మహిళా కానిస్టేబుల్ అశ్వినిని అధికారులు, సిబ్బంది అభినందించారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన సమతా సైనికులు

**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), ఏప్రియల్ 30:**



ప్రజాసంఘాల నాయకులు, ఆర్టీసీ ఉద్యోగి జంగిటి రమేష్- అనంత లక్ష్మి కుమారి దంపతుల కుమారుడు రణధీర్ - జోష్నలకు బుధవారం మంచిర్యాలలోని పద్మనాయక కల్యాణ మండపంలో వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుపతిరావు, న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జేవి రాజులతో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, గూడూరు లవన్ కుమార్, చందనగిరి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస ఇంటర్వ్యూల నిర్వహణ

**కొనరావుపేట:ఏప్రిల్.30(ప్రజా జ్యోతి)**
రాజీవ్ యువ వికాసం పథకము దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూల నిర్వహణ నిర్వహిస్తున్నామని కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారంటీలలో ఒకటైన రాజీవ్ యువ వికాసం క్రింద 1.00 లక్ష 2.00 లక్షల యూనిట్ల మంజూరు కై దరఖాస్తు చేసుకున్న వారి కి సూచికలోని జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల ఆదేశాలతో కోనరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ రెండు 02.05.2025 రోజున ఉదయం 11 గంటలకు గ్రామాల వారీగా మండల లెవెల్ కమిటీ ఆధ్వర్యంలో ధ్రువ పత్రములు (సర్టిఫికెట్లు) పరిశీలన ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుందని తెలిపారు

# నేత కుటుంబంలో మార్కుల పంట



**కొనరావుపేట: ఏప్రిల్.30(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన గూడూరు విట్టల్ నికిత దంపతుల కుమారుడు శశాంక్ కొనరావుపేటలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు విట్టల్ తన సొంత గ్రామంలో ప్రైవేట్ వైద్యునిగా పనిచేస్తుండగా నికిత ఇంటి వద్ద కిరాణా దుకాణం నిర్వహిస్తోంది ఈరోజు వెలువడిన ఫలితాల్లో 551 మార్కులు సాధించి పాఠశాల టాపర్గ నిలిచాడు పాఠశాల టాపర్ శశాంకు ను ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు మండల టాపర్ కు ఎస్పీ అభినందనలు కొనరో పేట మండలంలోని పాఠశాలలో చదివి మండల టాపర్గా నిలిచిన గుండా కారుణ్యను జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతె అభినందించారు నిజామాబాద్ గ్రామానికి చెందిన గుండా శ్రీకాంత్ కళ్యాణి దంపతుల కూతురు కారుణ్య కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో పదవ తరగతి చదివింది శ్రీకాంత్ గీత కార్మికునిగా పనిచేస్తుండగా తల్లి కళ్యాణి బీడీ కార్మికురాలుగా పనిచేస్తుంది బుధవారం రోజున వచ్చిన ఫలితాల్లో కారుణ్య 563 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది మండల టాపర్గా నిలిచిన కారుణ్యను జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే ప్రిన్సిపాల్ మండల చిరంజీవిని అభినందించారు.